వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మాజీ ఎంపిపి ప్రభాకరరెడ్డి

# టిడిపి నుండి వైసిపిలో చేరిక ఖాయం

ప్రభాకరరెడ్డి ఇంటికి ఎమ్మెల్యేరాచమల్లు,ఎమ్మెల్సీరామసుబ్బారెడ్డిలు,పార్టీలోకి ఆహ్వానం,త్వరలో జగన్ సమక్షంలో చేరిక

4లో

## కడప నగరానికి సరిపడా అందిస్తాం

కడప కార్పొరేషన్, మార్చి 22, ప్రభాతవార్త:
గత మూడేళ్లుగా సక్రమంగా వర్షాలు కురవని కారణంగా ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో నీటి మట్టం అడుగంటుతోందని కడప నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ చంద్ర తెలిపారు. కడప నగరానికి నీటి సరఫరా అందించే పెన్నానదిలో బుగ్గ లోకల్ బోర్లు నీరు అడుగంటిందన్నారు. 50.92 ఎంఎల్ డీకి గాను 37.80 ఎంఎల్డీ నీరు మాత్రమే సరఫరా అవుతోందన్నారు. 13.12 ఎంఎల్డీ నీరఉ కొరతను అధిగమించేందుకు గండికోట నుంచి మైలవరం ప్రాజెక్టు మీదుగా కడప లింగంపల్లి పంప్‌హౌస్‌కు 160 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. దీన్ని 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. 60 కి.మీ దూరం ఉన్న కారణంగా 40 శాతం మాత్రమే నీరు కడపకు రావడానికి అవకాశం ఉందన్నారు. నీటిని నిలువ ఉంచేందుకు తగు ఏర్పాట్లను అధికారులు చేస్తున్నట్లు చెప్పారు. నూతన బోర్లు వేసేందుకు నీటి పైపుల ఇంటర్ కనెక్షన్లకు 39 పనులు, 16 ప్రైవేటు వాటర్ ట్యాంక్‌లు, పెన్నానది నుంచి 8 ఫిల్టర్ పాయింట్లు, పంపు సెట్లు బోర్ల మరమ్మతులకు రూ.1.89 కోట్లు టెండర్లు అయ్యి పనులు కూడా జరుగుతున్నట్లు వివరించారు. తద్వారా పెన్నానదిలో నీటిమట్టం పెరుగుతుందని కడప నగరానికి సరిపడా నీరు అందిస్తామని తెలిపారు.

## మద్యం దుకాణం ఉద్యోగులపై వేటు



4లో

## బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం

### - కమీషనరునరసింహారెడ్డి

పులివెందుల టౌన్, మార్చి 22, ప్రభాతవార్త ః బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమీషనరు వెంకట రమణారెడ్డి అన్నారు.



## సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు



## రాజంపేట, రైల్వేకోడూరు అసెంబ్లీ అభ్యర్థులపై తీవ్ర ఉత్కంఠ

### రాజంపేట సీటు ఏ పార్టీకి కేటాయిస్తారో?!

## పొత్తుల కుంపటిలో

# ఉమ్మడి కడప విలవిల



రాజంపేటఅర్బన్,మార్చి22,ప్రభాతవార్త:
రాష్ట్రమంతా ఇప్పుడు ఉమ్మడి కడప జిల్లాలోని 6స్థానాలపై చూస్తోంది. పొత్తుల కుంపటితో అభ్యర్థులు విలవిలలాడుతున్నారు. పొత్తులలో కీలక భాగస్వామి తెలుగుదేశం పార్టీటికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల నరాలు తెగుతున్నాయి. ఒకవైపు టీడీపీ అధినేత చంద్రబాబు, మరోవైపు జనసేనాని పవణ్‌కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ముందే అభ్యర్థుల ప్రకటన జరగాల్సి ఉంది. టీడీపీ అధినేత శుక్రవారం3వ విడత ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ఉమ్మడి కడప జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు, 4అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులకు చోటు దక్కలేదు. జనసేన బీజేపీ పార్టీలకు కేటాయించాల్సిన సీట్లు, సామాజిక సమీకరణలు ముఖ్యంగా విజయ అవకాశాలే ప్రామానికంగం అభ్యర్థుల ఎంపిక పార్టీ అధినేతలకు తిరోభారంగా మారాయి. బీజేపీ, జనసేనకు పొత్తులలో భాగంగా ఇవ్వాల్సిన సీట్లలో చర్చలు జరిగిన స్థానాలకు సంబంధించిఉత్కంఠత నెలకొంది. రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మూడు సార్లు అభ్యర్థుల ప్రకటన తర్వాత మిగిలిన పార్లమెంట్ స్థానాలు నాలుగు కాగా, అందులో రాజంపేట, కడప పార్లమెంట్ స్థానాలు, నాలుగు అసెంబ్లీస్థానాలు ఉమ్మడి కడప జిల్లాలోనే ఉండటం గమనార్హం. పొత్తుల్లో భాగంగా వారి మధ్య జరిగిన పరస్పర ఒప్పందం పక్కన పెడితే ఏ సీటు ఏ పార్టీకి దక్కుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా రాజంపేట అసెంబ్లీ స్థానం ఏ పార్టీకి దక్కుతుందో తెలియక తల పట్టుకుంటున్నారు. టికెట్ ఆశిస్తున్న నేతలు జుట్టు పీక్కుంటున్నారు. ప్రధానంగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి ఎంపికపై తీవ్ర ఉత్కంఠ ఏర్పడింది. ఇప్పటికే రాజంపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రచారంలో కూడ పాలు పంచుకున్నారు. అయితే ఊహించని విధంగా క్లైమాక్స్‌లో 3వ జాబితాలో రాజంపేట పార్లమెంట్ స్థానం లేకపోవడం

సస్పెన్స్‌కు తెరపడలేదు. ఫలితంగా రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ప్రకటన కూడ అయోమయంగా మారింది. రాజంపేట అసెంబ్లీ స్థానం బీజేపీ, జనసేనలు ఆశించడం గమనార్హం. జనసేన పొత్తుల చర్చల్లోనే రాజంపేటసీటును ఆశించింది. అయితే గత చరిత్ర ఆధారంగా రాజంపేట స్థానం కేటాయించలేమని చెప్పినట్లు సమాచారం. ఇంతలోపే రాజంపేట అసెంబ్లీ సీటుపై బీజేపీ కన్ను కూడ పడింది. అటు జనసేనకు కానీ, ఇటు బీజేపీకికానీఏ మాత్రం ఇక్కడ ట్రాక్ రికార్డ్ లేదు. అయితే ఈ సీటు కోరడం చర్చనీయాంశం అయింది. సర్దుబాటులో ఎక్కడ రాజంపేట సీటు పోతుందో అన్న ఆందోళన టీడీపీ శ్రేణుల్లో లేకపోలేదు. ఎటు తిరిగి ఎటు పోతుందో తెలియనిపరిస్థితి. ప్రధానంగా మూడు రోజుల క్రితం బీజేపీ రాష్ట్ర కీలకనేత వైసీపీలో ఓ ముఖ్య నేతకు టికెట్ ఆఫర్ చేసినట్లు సమా చారం. అయితే ఆయన సున్నితంగా తిర స్కరి ంచినట్లు ఆ వర్గాలు చెబు తున్నాయి. ఈ నేపధ్యంలోరాజంపేటపై సర్వత్రా వీడని ఉత్కంఠత కనిపిస్తోంది. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగినట్లు అయితే సామాజిక సమీకరణలు కూడ మారిపోతాయనిస్పష్టంగా తెలుస్తోంది. రాజంపేట రైల్వేకోడూరులో కూడ ఊహించని విధంగా అభ్యర్థులు ఎంపిక అవుతారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ రెండు స్థానాలపై కొనసాగుతున్న సస్పెన్స్ తలపట్టుకుంటున్న నేతలకుపార్లమెంట్ సీటు టీడీపీకి దక్కుతుందా, బీజేపీకి పోతుందా అన్న దానికంటే రాజంపేట, రైల్వేకోడూరు సీట్లు ఏ పార్టీకి దక్కుతాయన్నదే చర్చనీయాంశం అయింది. నేడు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిపై ఒక క్లారిటి వచ్చేఅవకాశం కనిపిస్తోంది.

ఏది ఏమైన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ అభ్యర్థి ఎంపిక విశయంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ప్రకటన

ప్రతి ఎన్నికల్లోనూచివరి వరకు సస్పెన్స్ అన్నది పరిపాటిగా జరుగుతోంది. కాదంటే ఈ దఫా అభ్యర్థి కంటే ఏ పార్టీకి సీటు పోతుందో అన్నదే కీలకమైంది. గందరగోళ పరిస్థితి నెలకొంది. పొత్తుల పుణ్యమా అని ఈ పరిస్థితి దాపరించింది. ఈ పరిణామాలు అభ్యర్థుల ప్రకటన తర్వాత కానీ ఎలా దారితీస్తాయో వేచి చూడాల్సి ఉంది.

## టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

### ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. 20వ వార్డు కౌన్సిలర్ తులసీ రామక్రిష్ణను మర్యాదపూర్వకంగా కలసి టిడిపి గెలుపుకు సహకరించాలని తెలిపారు. అదేవిధంగా 17వవార్డు మాజీ కౌన్సిలర్ శ్రీవాణి భర్త జయరామ్ షాజహాన్‌బాషా ఆద్వర్యంలో టిడిపిలో చేరారు. హరినంద్యాల మెట్రోకాంప్లెక్ ఉదయ్, అన్వర్, సలాముద్దీలను కలసి టిడిపి గెలుపుకు కృషి చేయాలన్నారు. వారి ఆధ్వర్యంలో 150మంది యువత టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి షాజహాన్‌బాషా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగుచెందారని వచ్చే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధిచెప్పి టిడిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ది చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జె.వెంకటేష్, ఎస్ఎ.మస్తాన్, షంషేర్, నాగూర్‌బాషా, జేసిబి ఈశ్వర్‌నాయుడు, మదుసూదన్‌రెడ్డి, రఘుపతినాయుడు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగన్ పాలనకు

# అంతం పలుకుదాం

### : రాబోయేది చంద్రన్న పాలన : నారా భువనేశ్వరి

బద్వేలు , మార్చి 22 ప్రభాతవార్త : అరాచక పాలనకు స్వస్తిపలికి చంద్రన్న పాలనకు స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి రెండు రోజుల బద్వేలు పర్యటనలో భాగంగా శుక్రవారం బి.కోడూరు మండలం గుంతపల్లె, కలసపాడు మండలం లింగారెడ్డిపల్లె , బ్రాహ్మణపల్లె, తెల్లపాడు గ్రామాలలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాలనకు ప్రజలు త్వరలో బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అరాచక పాలనకు చరమగీతం పాడతారమన్నారు. చంద్రబాబు వలనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని జగన్ పాలనలో దోపిడి ఎక్కువై దోచుకునేందుకు నాయకులు వేలకోట్లు సంపాదించారన్నారు. ఒకపక్క కబ్జాలు, మరోపక్క ఇసుక, మద్యంలాంటి ఎన్నో అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానని ఆమె భరోసా ఇచ్చారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులతో మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారందరికీ పార్టీ అండగా ఉంటుందని, ఏ ఒక్కరూ మనోధైర్యం వీడకూడదన్నారు. ఎన్నికలలో మద్ధతుదారులకు మద్దతు తెలిపే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రాష్ట్రం అభివృద్ది జరగాలన్న, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, అవినీతి పాలన అంతం కావాలన్నా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడమేప్రధాన లక్ష్యమన్నారు. వైసీపీ అరాచకశక్తులను తరిమికొటే ందుకు సిద్ధంగా ఉండాలని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ప్రశ్నించేవారిని అరెస్టు చేయడం వైసీపీకి పరిపాటిగా మారిందని వాటికి చరమగీతం పాడాలన్నా, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా చంద్రన్న ప్రభుత్వం రావాలన్నారు. ఇప్పటికే వైసీపీలోని ముఖ్యనేతలంతా దోచుకునే కార్యక్రమం మొదలు పెట్టి వేలకోట్లు గడించి ఎన్నికలకు సిద్దమవుతున్నారన్నారు. ఈమె వెంట మాజీ ఎమె ్మల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి, కైవల్యారెడ్డి, రోశన్న, తదితర నేతలు ఉన్నారు.



## నివేధికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు పంపించాలి - ఎన్నికల అధికారి

రాయచోటి, మార్చి 22, ప్రభాత వార్త :
సార్వత్రిక ఎన్నికలు-2024 కొరకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ నుంచి రోజు వారి నివేధికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సార్వత్రిక ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాలలో సిద్ధంగా ఉండాలన్నారు. ఫారం 6,ఎంసిసి, ఈఎస్ఎంఎస్, ఎఫ్ఎస్‌టటి, ఎస్ఎస్‌టి తదితర అంశాలకు సంబంధించిన నివేధికలను ప్రతి రోజు సిఇఒ కార్యాలయానికి తగిన సమయంలో చేరవేయాలన్నారు. అనంతరం అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి రోజువారి నివేధికలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి అందజేయాలని, ఈ విషయంలో ఎటువంటి అతసత్వాన్ని ప్రదర్శించరాదని నోడల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులలో ఉన్న నోడల్ అధికారులు, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 39వ వార్డులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



3లో

## ఉద్యోగాల పేరుతో ఆడపిలలలను మోసం చేసిన మహిళ

మదనపల్లెక్రైం, మార్చి 22 ప్రభాతవార్త :
ఉద్యోగాలు ఇప్పిస్తామని ఓ మహిళ ఆడ పిల్లలను మోసం చేసిన ఘటన మదనపల్లెలో వెలుగు చూసింది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిమ్మనపల్లెకు చెందిన నందిని మదనపల్లె, నిమ్మనపల్లె తదితర ప్రాంతాల్లో నిరుద్యోగ యువతలకు 3లో



## మాజీ ఎంపిపి ప్రభాకరరెడ్డి
# టిడిపి నుండి వైసిపిలో చేరిక ఖాయం

**ప్రభాకరరెడ్డి ఇంటికి ఎమ్మెల్యేరాచమల్లు,ఎమ్మెల్సీరామసుబ్బారెడ్డిలు,పార్టిలోకి ఆహ్వానం,త్వరలో జగన్ సమక్షంలో చేరిక**

రాజుపాళెం, మార్చి22, ప్రభాతవార్త.
మండల పరిధిలోని చిన్నశెట్టి పల్లె గ్రామానికి చెందినమాజీ ఎంపిపి మెట్టుపల్లె ప్రభాకరరెడ్డి ఇంటికి శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలు వచ్చి ఆయనను జగనన్న కోరిక మేరకు వైసిపి పార్టిలోకి ఆహ్వానించారు. దానికి ప్రభాకరరెడ్డి వైసిపిలో చేరుటకు సుముఖతను తెలిపారు, దీంతోఆయన పార్టిలో చేరుట ఖాయంమైనది. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ గురువారం జగనన్నను తాడేపల్లిలో కలిసిన సమయంలో రాజుపాళెం మండల నాయకులు ప్రభాకరరెడ్డిని స్వయంగా కలిసి పార్టిలోకి ఆహ్వానించాలని తెలిపారని, త్వరలో ప్రభాకరరెడ్డిని జగనన్న పార్టి కండువాను కప్పి పార్టిలోకి తీసుకుంటారని తెలిపారు. ఆయన రాకను మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు స్వాగతిస్తున్నారని వారందరు మాతోకలిసి ఇక్కడకు వచ్చారని తెలిపారు. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ టిడిపి నుండి



వైసిపిలోకి చేరటమేకాదు రాచమల్లు గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని, జగనన్న మాపైన పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుతామని తెలిపారు. రెండు దఫాలు ఎంపిపిగా పదవిని అలంకరించామని మండలంలోని నాయకులు అందరితో కలిసి పనిచేసినామని వారందరితో కలిసి నేడు వైసిపిపార్టి కోసం పనిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పోరెడ్డి నరశింహ్మారెడ్డి, వైసిపిపార్టి పరిశీలకులు హనుమంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, రాజారాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శివనాగిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, లాయరుచంద్రశేఖరరెడ్డి, బలరామిరెడ్డి, ప్రతావరెడ్డి, నుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి శుక్రవారం ప్రొద్దుటూరు మెయిన్ బజార్‌లోని అమ్మవారి శాల నుండి ఎన్నికలప్రచారం ప్రారంభించారు. ముందుగా అమ్మవారి శాలలో ఆయనను ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు, సభ్యులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సాదారంగా ఆహ్వానించారు. అనంతరం వాసవీమాతకువిశేష్ పూజలు నిర్వహించి జయభేరి ఎన్నికల ప్రచారం ప్రారంభోత్సవం సంధర్భంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయం నుండి పురవీధుల గుండి పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీనిర్వహించారు. ఈ సంధబ్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. ప్రజలు గత 5సంవత్సరాలలో జరిగిననష్టాన్ని గుర్తించి సైకిల్ గుర్తుకు ఓటేసి ప్రొద్దుటూరు నుండి తనను గెలిపించాలని, రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి జనసేన బీజేపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టీడీపీ పట్టణఅధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు పట్టణ, మండల, రాజుపాళెం మండల టిడిపి, జనసేన, బీజేపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## డీజీపీ, చీఫ్ సెక్రటరీని బదిలీ చేయాలి
### - టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్



కడప వైద్యవిభాగం, మార్చి 22, ప్రభాతవార్త: రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీని బదిలీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపిన వినతి ద్వారా విజ్ఞప్తి చేశానని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకానగర్‌లో టీడీపీ శ్రీనివాసరెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీజీపీ, చీఫ్ సెక్రటరీ, జగన్‌రెడ్డి ముగ్గురు కడప జిల్లాకు చెందిన వారేనని డీజీపీ, చీఫ్ సెక్రటరీని జగన్‌రెడ్డి చెప్పు చేతుల్లో ఉంచుకొని ఎన్నికలు జరుపుకోవాలని చూస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నంద్యాల, గిద్దలూరులో వైసీపీ గూండాలు బరితెగించారని చిలకలూరిపేటలో దేశ ప్రధాని మోదీ బహిరంగ సభలో భద్రత కల్పించడంలో పోలీసులు వైఫల్యం చెందారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలంటే ఎన్నికల కమిషన్ డీజీపీ, చీఫ్ సెక్రటరీలను బదిలీ చేసి ఆ స్థానాల్లో ఇతర రాష్ట్ర అధికారులను నియమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వీరయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఎమ్మెస్సీ హార్టికల్చర్‌లో స్వర్ణపథకం సాధించిన స్వర్ణ లక్ష్మి



బద్వేల్, మార్చి 22, ప్రభాతవార్త: బద్వేల్ పటణంకి చెందిన తుమ్మలపెంట సురేష్ బాబు ప్రభావతి దంపతుల కుమార్తె స్వర్ణ లక్ష్మి ఎంఎసఖసీ ఆర్టికల్చర్ వెజిటెబుల్ సైన్స్ నాగాలాండ్ విశ్వవిద్యాల యంలోస్వర్ణ పథకని సాధించి సొంత గ్రామానికి చేరుకుంటున్న సంధర్భంగా తల్లిదండ్రులను ఆమెకు అభినందనలు తెలిపారు. గతంలో బీఎస్సీ అర్టికల్చర్ పాజాన్ అండ్ కో బంగారు పథకం సాధించింది. ఈ సంధర్భంగా పలువురుఆత్మీయులు ఆమెను అభినందించారు. వార్త సర్క్యులేషన్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వరరావు అభినందించిన వారిలో ఉన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోండి
### - జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మార్చి 22, ప్రభాత వార్త :
ఎన్నికల ఫిర్యాదులు, ఇతర వివరాల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 7090) సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు -2024కు సంబంధించి ఫిర్యాదులు, ఇతర వివరాల కొరకు రాయచోటి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశామని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ఫిర్యాదునైనా ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చునన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24న7 పని చేస్తుందని, ఫిర్యాదుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1950కి అదనంగా పని చేస్తుందన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న అమీర్‌బాబు




కడప వైద్యవిభాగం, మార్చి 22, ప్రభాతవార్త: నగరంలోని ఫాతిమా మెడికల్ కాలేజీ అక్కు జవాద్ కరస్పాండెంట్ ఆఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని మరియు ముఖ్యంగా రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలిసి మెలసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అలీఖాన్, రెహమాన్, ఇమ్రాన్, నాసర్ అలీ, రఫీఖాన్, మేకల వెంకటేష్ యాదవ్, ఇలియాస్, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జాయింట్ సెక్రటరీ



బద్వేలు , మార్చి 22 ప్రభాతవార్త :
గత రెండు రోజుల క్రితం బద్వేలు బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి గాను జరిగిన బద్వేలు న్యాయవాదుల సంఘం ఎన్నిక జరిగిన విషయం విధితమే. కాగా ఇందులో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నూతి శ్రీనివాసులు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శుక్రవారం ఒక ప్రకటనలో పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. 68 మంది బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జరిగిన ఎన్నికలో తనపై నమ్మకముంచి బార్ అసోసియేషన్ తనకంటు ప్రత్యేక స్థానాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. తన పదవికి తప్పక న్యాయం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పలువురిపై కేసు నమోదు

బద్వేలు , మార్చి 22 ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వారికి మద్దతు తెలుపుతూ ఎన్నికల నియమావలిని ఉల్లంఘించి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసిన సీపీఎం పార్టీకి చెందిన వీరశేఖర్, అనిల్, ఇమ్మానుయేల్, బాల ఓబయ్య, రమణ, వెంకటరమణ, శ్రీనివాసులుపై మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ యుగంధర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఎన్నికల నియమావలిని ఉల్లంఘిస్తూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, అసభ్య పదజాలాన్ని వాడుతూ ప్రజాశాంతికి భంగంకలిగించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు




బద్వేలు అర్బన్ , మార్చి 22 ప్రభాతవార్త :
బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మెంటా అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు కేంద్ర పోలీసు దళాలు రాక

### - ఎన్నికల సమయంలో కేంద్ర పోలీసు దళాలు, పోలీసులు సమన్వయంగా పని చేయాలి
### - జిల్లా ఎస్పీ కృష్ణారావు



రాయచోటి, మార్చి 22, ప్రభాత వార్త :
రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గానికి కేంద్ర పోలీసు దళం (సిఆర్‌పిఎఫ్) కంపెనీ చేరుకున్నది. సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వంగా పని చేయాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు పేర్కొన్నారు. కేంద్ర పోలీసు దళాలు జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలోని డిగ్రీ కళాశాల నందు కేంద్ర పోలీసు దళాలకు సార్వత్రి ఎన్నికల విధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర పోలీసు దళాలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా భౌగోలిక పరిస్థితులు, అసెంబ్లీ పార్లమెంట్ స్థానాలు, పోలీసు డివిజన్‌లు గురించి విపులంగా తెలియజేశారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఒకటీంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం పీలేరు సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. అలాగే కలికిరి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి మహాల్ గ్రామమం సందర్శించి అక్కడ సిఐకి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు రాయచోటి డిఎస్పీ మహబూబ్‌బాషా, సిఐ సాధిక్ అలి, కలికిరి ఎస్ఐ మోహన్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట

రాయచోటి, మార్చి 22, ప్రభాత వార్త :
అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావును శుక్రవారం ప్రేమజంట హాజరై రక్షణ కల్పించాలని కోరారు. మేము ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని, అష్టపూర్వకంగానే ప్రేమ వివాహం చేసుకున్నామని, అయితే అమ్మాయి తల్లిదండ్రులు కిడ్నాప్ కేసు పెట్టారు. తనను ఎవ్వరూ కిడ్నాప్ చేయలేదని, ఇష్టపూర్వకంగా ప్రియుడు వద్దకు వెళ్లానని అమ్మాయి తెలియజేశారు. తల్లిదండ్రులు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని, ముంబైలో ఉన్న ప్రియుడు చెంతకు వెళ్లినట్లు తెలిపారు. ముంబైలో నిక్కా (పెళ్లి) చేసుకున్నామని, మ్యారేజ్ డ్యాకుమెంట్‌తో ప్రేమ జంట వచ్చారు. తమకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని కోరారు.



## కే.ఎస్.ఆర్.ఎం లో ప్రపంచ జల దినోత్సవం నిర్వహణ



కడప ప్రభాతవార్త :
నీటి పారిశుధ్యం,నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి, సమన్వయంతో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అందరూ నీటి సంరక్షణ, నీటి వనరుల నిర్వహణ పద్దతులపై అవగాహన కలిగి వుండాలని జల వనరుల శాఖ విభాగం ఇరిగేషన్ సర్కిల్(కడప) సూపరిండెంట్ ఇంజినీర్ శ్రీ కే.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కే.ఎస్.ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ విభాగం, ఆలమ్ని అసోసియేషన్ విభాగం మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ సెంటర్ వారి సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన "ప్రపంచ జల దినోత్సవం -2024" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా,వారు మాట్లాడుచూ భూమి మీద సకల జీవకోటీ రాశులకు నీరు ప్రాణదానం అని,నీటి వృదాను అరికట్టాలని, బావి ఎండిపోయే వరకు నీటి విలువ తెలియని మానవునికి భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణ, నీటిని పొదుపు చేయడం వంటి అవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేస్తూ,అనంతరం విద్యార్థులకు ఎస్సే రైటింగ్, మోడల్ మేకింగ్ , పోస్టర్ ప్రజెంటేషన్ ,ఎలక్యూషన్ వంటి కాంపిటీషన్ లను నిర్వహించగా ఇందులో మొదటి, ద్వితీయ,తృతీయ స్థానంలో, ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటోలను, అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సమన్వయ కర్తలను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అమరనాథ్ రెడ్డి ,ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ సెంటర్ ఛైర్మెన్ డాక్టర్ వి.ఆదినారాయణ రెడ్డి ,ప్రోగ్రాం సమన్వయకర్తలు ఆచార్య టి. కిరణ్ కుమార్ శ్రీమతి కె.నివేదిత

## గేట్ పరీక్ష పై అవగాహన సదస్సు





కడప ప్రభాతవార్త :
కే ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల ఐ.ఈ.ఈ.ఈ స్టూడెంట్ చాప్టర్ విభాగం, కెరీర్ డెవలప్మెంట్ సెల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో వివిధ బ్రాంచ్ లలో బీ.టెక్ ప్రి ఫైనల్ ఇయర్ అభ్యసిస్తూ ప్రతిష్టాత్మకమైన గేట్ పరిక్షలకు సన్నద్ధమయ్యే విధ్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన ప్రముఖ కోచింగ్ సెంటర్ మేడ్ ఈజీ (న్యూ ఢిల్లీ) ఫ్యాకల్టీ నిపుణులు శ్రీ షిషిర్ పెర్సాయి విద్యార్థులను ఉద్దశించి మాట్లాడుచూ ఒక నిర్దిష్ట మైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, సమగ్ర అవగాహనతో, అంకిత భావం, క్రమ శిక్షణ, పట్టుదల, నిపుణుల సలహాలు, టైం మేనేజ్ మెంట్, వంటి అంశాలు లక్ష్య సాధనకు ఎంతో దోహదపడతాయని తెలుపుతూ గేట్ లో ఉత్తీర్ణులు ఐన వారికి ఉన్నత విద్యా అవకాశాలే కాకుండా, ఉపాది అవకాశాలూ లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్ , ఈ.సీ.ఈ విభాగాధిపతి డాక్టర్ జి.హేమలత ,ఈ.ఈ.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రియ దర్శిని, కార్యక్రమ సమన్వయ కర్తలు డాక్టర్.వి ఆది నారాయణ రెడ్డి, డాక్టర్ చీపాటి కుమార్ రెడ్డి, శ్రీ కే.ఈశ్వర్ రెడ్డిసీ.డీ.సీ విభాగ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన

కడప ప్రభాతవార్త :
కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో శుక్రవారం ఫైబర్ సెక్యూరిటీ పై జరిగిన అవగాహన సదస్సు లోదత్తత గ్రామమైన ప్రకాష్ నగర్ లో నిర్వహించారు ఈ సందర్భంగా పిఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం ఫోన్, ఆధార్, పాన్ నెంబర్లు, ఎవరికి ఇవ్వకూడదని చెప్పారు అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఇవ్వకూడదని పొరపాటున ఇస్తే బ్యాంక్ సేవింగ్ అకౌంట్ లో ఉన్న డబ్బు మొత్తం లూటీ అవుతుందని హెచ్చరించారు సైబర్ క్రైమ్ అనేక రకాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారులి




## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, మార్చి 22, ప్రభాతవార్త: నగరంలోని 28వ డివిజన్‌లో ఎస్.కె.బాషా ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో పలువురు ముస్లిం సోదరులతో కలిసి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, సివాకొండరెడ్డి, జిలానీ, మన్సూర్, జియా, మొహమ్మద్, ఖాజాపీర్, షబ్బీర్, డా.రబ్బాని తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

